'నులి'పేద్దాం..!

నులి పురుగులు- ఇవి, అందరినీ.. ప్రధానంగా పిల్లలను శారీరకంగా ఇబ్బంది పెడతాయి. వీటి కారణంగా కడుపు నొప్పి, మల ద్వారంలో దురద వస్తుంది. ఈ నులి పురుగులను సమూలంగా 'నులి'పేసే 'ఆయుధాలే' ఆల్బెండజోల్ మాత్రలు. జిల్లావ్యాప్తంగా గురువారం ఈ మాత్రలను అంగన్‌వాడీ-పాఠశాలలు/కళాశాలల్లోని పిల్లలకు/విద్యార్థులకు అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. – నెట్‌వర్క్

ఇల్లెందు రూరల్: మాట్లాడుతున్న యూఎఫ్‌డబ్ల్యూసీ అధికారి

అన్నపురెడ్డిపల్లి: ఎర్రగుంట ఉన్నత పాఠశాలలో కలెక్టర్

లక్ష్మీదేవిపల్లి: ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌వో

టేకులపల్లి: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ బానోత్ మౌనిక

చండ్రుగొండ: జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ

'అమ్మ' బడిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

కలెక్టర్ జితేశ్ వి పాటిల్

అన్నపురెడ్డిపల్లి, జూన్ 20: అమ్మ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని, వారికి నిత్యం అందుబాటులో ఉండాలని అధికారులను కలెక్టర్, ఐటీడీఏ ఇన్‌చార్జ్ పీవో జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఆయన గురువారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. తహసీల్ కార్యాలయాన్ని సందర్శించారు. ధరణి వెబ్‌సైట్‌ను, రికార్డులను, గదులను. పరిశీలించారు. తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్ నుంచి భూమి వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. మండలంలో సాగు వివరాలను ఏవో అనూష నుంచి తెలుసుకున్నారు. వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. మండలంలో వైద్య సేవల వివరాలను వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక నుంచి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించారు. ఉపాధి హామీ పథకం పనుల వివరాలను ఎంపీడీవో మహాలక్ష్మి నుంచి తెలుసుకున్నారు. ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఎంఈవో సత్యనారాయణ నుంచి అమ్మ ఆదర్శ పాఠశాలల వివరాలు తెలుసుకున్నారు. గుంపెన హెచ్ కాలనీ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులతో చెప్పారు.

పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

క్వార్టర్ల వివరాలను 'సాప్'లో పొందుపర్చాలి

కొత్తగూడెం సింగరేణి, జూన్ 20: సింగరేణి క్వార్టర్ల వివరాలను క్వార్టర్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో పొందుపర్చాలని ఏజీఎం (పర్సనల్ వెల్ఫేర్) శ్రీనివాసరావు అన్నారు. అన్ని ఏరియాల పర్సనల్, సివిల్, వర్క్‌షాప్, ఎస్టేట్స్ విభాగం అధికారులతో ఆయన గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సిస్టం ద్వారా క్వార్టర్ల లభ్యత వివరాలు వెంటనే తెలుస్తాయని, కేటాయింపు ప్రక్రియ కూడా వేగవంతమవుతుందని చెప్పారు.

మాట్లాడుతున్న అధికారులు

ఘనంగా రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, జూన్ 20 : భద్రాద్రి దివ్యక్షేత్రంలో గురువారం సీతారాములకు నిత్యకల్యాణం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం నిత్య పూజలు జరిపారు. అనంతరం స్వామివారిని బేడా మండపంలో స్వామివారికి కల్యాణం జరిపారు. కల్యాణంలో పాల్గొన్న 23 జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

రామయ్యకు కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

వసతి గృహాల్లో దోమల మందు పిచికారీ

గుండాల, జూన్ 20: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని వసతి గృహాల్లో వైద్య సిబ్బంది దోమల మందు పిచికారీ చేస్తున్నారు. గురువారం కస్తూర్బా గాంధీ పాఠశాల, ఆశ్రమ పాఠశాల బాలురు, పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో ఒక విడతలో దోమల మందు పిచికారీ చేశారు.

రక్తదానం మహాదానం..

భద్రాచలం, జూన్ 20: ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మనిచ్చేది రక్తదానం మాత్రమే అని, రక్తదానం మహాదానం అని రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు, రీజినల్ సెక్రటరీ ఎం.మల్లారెడ్డి అన్నారు. గురువారం కొత్తగూడెం రీజియన్ ఆధ్వర్యంలో భద్రాచలంలోని రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం శిబిరంలో వారు మాట్లాడారు. ఎస్ మణికంఠ రాజేశ్, వై రాజేశ్, ఎం రమేశ్, కే నరేశ్, బీ వరుణ్, పీ శివరామకృష్ణ, ఉమేశ్‌కుమార్, పుష్ప, డాక్టర్ చంద్రప్రసాద్, సూర్యనారాయణ, కొప్పుల మురళి, బ్లడ్ బ్యాంక్ టెక్నిషియన్ ఆదినారాయణ, చందు పాల్గొన్నారు.

అరిచితులు వస్తే సమాచారం ఇవ్వండి

మణుగూరు టౌన్, జూన్ 20: వలస ఆదివాసీ గొత్తికోయలకు పోలీసులు అన్ని వేళలా అండగా ఉంటారని మణుగూరు సీఐ సతీష్ కుమార్ అన్నారు. గురువారం మణుగూరు వలస ఆదివాసీ గ్రామమైన పెద్దిపల్లి గ్రామాన్ని ఆయన తన సిబ్బందితో సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. కొత్త వ్యక్తుల సంచారం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. అనంతరం చిన్నారులకు ఆహారం, దుస్తులు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

గొత్తికోయలతో సీఐ సతీశ్‌కుమార్, సిబ్బంది

బొగ్గు బ్లాకులు సింగరేణికి అప్పగించాలి

మణుగూరు టౌన్, జూన్ 20: సార్వత్రిక ఎన్నికల ముందు సింగరేణి ప్రైవేటీకరణ చేయబోమని, ఆ ఆలోచన లేదని చెప్పిన మోడీ ప్రభుత్వం ఈ రోజు జరిగిన బొగ్గు గనుల వేలం పాటలో తెలంగాణ శ్రావణ్‌పల్లి బొగ్గు బ్లాక్‌ను చేర్చడాన్ని ఏఐటీయూసీ వ్యతిరేకిస్తోందని బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ రామనర్సయ్య అన్నారు. గురువారం పీవీ కాలనీలోని కేఎల్ మహేంద్ర భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

చర్ల, జూన్ 20: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సంఘం జిల్లా అధ్యక్షురాలు జి పద్మ డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గురువారం ఎంఈవో కార్యాలయంలో అధికారులకు అందజేశారు.

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

భద్రాచలం, జూన్ 20: పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని, సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల బెదిరింపులను ఆపాలని కోరుతూ.. సీపీఐ ఎంఎల్ ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఏపీవో జనరల్‌కు వినతిపత్రం సమర్పించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో జిల్లా నాయకులు గొని నాగేశ్వరరావు, ఎస్కే ఉమర్ మాట్లాడారు.

ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్స్ చేపట్టాలి

కరకగూడెం, జూన్ 20: గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదలీలు, ప్రమోషన్స్ తక్షణమే చేపట్టాలని గురువారం కరకగూడెం మండలం చిరుమళ్ల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో స్వచ్ఛంద నిరసన చేపట్టారు. ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్ పాల్గొన్నారు.

దుమ్ముగూడెం, జూన్ 20: గిరిజన సంక్షేమశాఖలో సుదీర్ఘంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. గురువారం భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు.

డయాలసిస్ కేంద్రం పనులు త్వరగా పూర్తిచేయాలి

భద్రాచలం, జూన్ 20: చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరైన డయాలసిస్ కేంద్రం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ రవిబాబు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ శ్రీనివాస్, ఆరోగ్య టీం లీడర్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వెంకట్రావుతో మాట్లాడుతున్న జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ రవిబాబు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

పినపాక, జూన్ 20: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని ఐలాపురం గ్రామం వద్ద బుధవారం రాత్రి చోటు చేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కిష్టాపురం పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన మద్దెల సదీన్ (25) మణుగూరు వైపు నుంచి ద్విచక్రవాహనంపై వస్తుండగా ఐలాపురం బ్రిడ్జి సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి లోయలో ఉన్న చెట్టుకు బలంగా ఢీకొట్టాడు. ఈ ఘటనలో సదీన్‌కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించగా.. ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు.

ఆరోపణలు అవాస్తవం..

మణుగూరు టౌన్, జూన్ 20: ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను వేధింపులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు అవాస్తవమని పర్మినెంట్ గార్డులు అన్నారు. గురువారం ఈ మేరకు జమ్మెదార్లు, సెక్యూరిటీ గార్డులు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రైవేట్ గార్డులను వేధిస్తున్నారనే ఆరోపణలు అవాస్తవమని ఖండించారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు తమకు సొంత తుమ్ముళ్లు లాంటి వారని, సింగరేణి సంస్థ ఆస్తుల పరిరక్షణలో తమతో పాటు ఆ గార్డుల సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఆర్ వెంకటేశ్వర్లు, రాంబాబు, వెంకటేశ్వర్లు, జయరాజు, ఆదర్ల సురేందర్, కనుకుంట్ల రాజు, కిరణ్‌కుమార్, రమేశ్, నవీన్‌బాబు, షడ్రక్ బాబు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదెలు మృతి

ఆళ్ళపల్లి, జూలై 20: విద్యుత్ షాక్‌తో పాడి గేదెలు మృతిచెందిన ఘటన ఆళ్ళపల్లి మండలం అనంతోగు గ్రామం వద్ద జరిగింది. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ఆళ్ళపల్లి పంచాయితీ, తీర్లాపురం గ్రామానికి చెందిన రైతులు పడిగ సుశీలకు చెందిన గేదె, పూసం పద్మకు చెందిన గేదె తిర్లాపురం వైపు మేతకు వెళ్లాయి. సాయంత్రం అయినా ఇంటికి రాకపోయే సరికి వాటిని వెతుకుతూ వెళ్లగా విద్యుత్‌శాఖతో మృతిచెందినట్లు గుర్తించారు. వెంటనే విద్యుత్, పశుసంవర్ధక శాఖకు సమాచారం ఇవ్వగా, ఏఈ రమేష్ గురువారం పరిశీలించారు.

ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లు గుర్తింపు

అశ్వారావుపేట, జూన్ 20: జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇటీవల వరుసగా రోడ్డు ప్రమాదాలు జరిగిన విషయాన్ని తెలుపుతూ, కారణాలను వివరిస్తూ నేషనల్ హైవే అథారిటీకి పోలీసులు లేఖ రాశారు. దీనిపై అథారిటీ అధికారులు స్పందించారు. ఎస్సై పి.శివ రామకృష్ణ నేతృత్వంలో వారు గురువారం అశ్వారావుపేట నుంచి అచ్యుతాపురం వరకు జాతీయ రహదారిని పరిశీలించారు. బ్లాక్ స్పాట్లను గుర్తించారు. మూల మలుపుల వద్ద, తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో వేగ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. నివేదికను ఉన్నతాధికారులకు ఇవ్వనున్నట్లు అథారిటీ అధికారులు తెలిపారు.

బ్లాక్ స్పాట్‌లను గుర్తిస్తున్న అధికారులు

విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలి

చండ్రుగొండ, జూన్ 20: విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఎస్ఈ బికంసింగ్ ఆదేశించారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులతో మాట్లాడుతూ.. చండ్రుగొండ సబ్ స్టేషన్ నుంచి తిప్పనపల్లి మీదుగా పెనగడప గ్రామానికి రూ.70లక్షల వ్యయంతో ఫీడర్ లైన్‌ను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అధిక లోడ్‌ను తట్టుకునేందుకు సబ్‌స్టేషన్‌లో పాత బ్రేకర్ల స్థానంలో అమర్చేందుకు రెండు కొత్త బ్రేకర్లు మంజూరైనట్లు చెప్పారు. ఏఈ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఎస్ఈ బికంసింగ్

రామోజీరావు మరణం సినీ, పత్రికారంగానికి తీరని లోటు

భద్రాచలం, జూన్ 20 : ప్రముఖ పారిశ్రామిక వేత్త, సినీ నిర్మాత రామోజీరావు మరణం సినీ, పత్రికారంగానికి తీరని లోటని ప్రముఖ సేవకులు బిర్రు సుధాకర్ అన్నారు. గురువారం కూనవరం రోడ్డులోని సరోజిని వృద్ధాశ్రమంలో జరిగిన రామోజీరావు సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సరోజిని వృద్ధాశ్రమానికి శాశ్వత భవన నిర్మాణం,ప్రహరి నిర్మాణంతోపాటు ఆశ్రమానికి కావాల్సిన సామగ్రిని రూ.80లక్షలు వెచ్చించారన్నారు. ఆయన కట్టించిన భవనంలోనే సరోజనమ్మ వందలాదిమంది అనాథ వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంచి, అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు సరోజిని దంపతులు, కృష్ణ,సాయి,సరిత, కార్తికేయ,ప్రకాష్, సురేంద్ర, సాకేత్ పాల్గొన్నారు.

కేటీపీఎస్ ఆర్టీజన్ కార్మికుడికి గాయాలు

పాల్వంచ, జూన్ 20: కేటీపీఎస్ ఓఅండ్ఎం పాత కర్మాగారం స్విచ్ యార్డ్ ఫీడర్‌లో గురువారం బ్రేకర్ ఫ్లాష్ అవడంతో అక్కడ విధుల్లో ఉన్న ఆర్టీజన్ కార్మికుడు కార్తీక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. 220 కేవీ ఫీడర్‌లో ట్రిప్ అవడంతో ఏఈ పర్యవేక్షణలో ఆర్టీజన్ కార్మికులు మరమ్మతు పనులు చేస్తున్నారు. ఫీడర్‌లోని బ్రేకర్స్‌ను సరిచేస్తుండగా కరెంట్ ఫ్లాష్ అయింది. కార్తీక్‌కు చేతుల నుంచి ముఖం వరకు కాలింది. అతని పక్కనే ఉన్న మరో ఆర్టీజన్ వెంకన్నకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని అక్కడి కార్మికులు, అధికారులు కేటీపీఎస్ ఆస్పత్రికి తరలించారు. కార్తీక్‌కు స్థానిక ఎల్‌వీ ప్రసాద్ ఐ ఆస్పత్రిలో పరీక్షలు చేయించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. దీనిపై కేటీపీఎస్ ఓఅండ్ఎం డీఅండ్డీ ఎస్ఈ కిరణ్‌కుమార్‌ను వివరణ కోరగా.. ''బ్రేకర్ మరమ్మతులు చేస్తుండగా ఎర్త్ ఫ్లాష్ అయింది. ఒకరికి తీవ్రంగా, మరొకరికి స్వల్పంగా గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన కార్తీక్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదు'' అని చెప్పారు.

చికిత్స పొందుతున్న కార్తీక్

'గ్రామీణ వైద్యులపై దాడులు సరికాదు'

ఇల్లెందు రూరల్, జూన్ 20: గ్రామీణ వైద్య సహాయకులపై దాడులు సరికాదని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు అన్నారు. ఇల్లెందులోని ఫించన్ భవనంలో గురువారం మండల స్థాయి గ్రామీణ వైద్యుల సమావేశంలో మాట్లాడారు. వైఎస్ ప్రభుత్వం జీవో నం.429 ద్వారా గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ వైద్యాధికారులు శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఇలా శిక్షణ పొందిన వారంతా ఐదేళ్లపాటు కాంపౌండర్‌గా పని చేశారని, పారా మెడికల్ సర్టిఫికెట్ తీసుకున్నారని చెప్పారు. ఫస్ట్ ఎయిడ్ సెంటర్ గుర్తింపుతో ప్రజలకు సేవ లందిస్తున్నారని అన్నారు. ''మాలో ఎవరైనా అర్హతకు మించిన వైద్యం చేసినట్లయితే.. ఆ విషయాన్ని మేమే ప్రభుత్వ వైద్యాధికారులకు బాధ్యతగా సమాచారమిస్తాం. మేము మా వృత్తిని కొనసాగించేలా అవకాశం ఇవ్వండి'' అని, ప్రభుత్వ వైద్యాధికారులను కోరారు. జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రావు, కార్యదర్శి నటరాజ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు కాంతారావు , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌సీహెచ్‌పీ క్రెడిట్ సొసైటీకి నామినేషన్ దాఖలు

రామవరం, జూన్ 20: సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆర్‌సీహెచ్‌పీ క్రెడిట్ సొసైటీ ఎన్నికలకు ఏఐటీయూసీ సభ్యులు నామినేషన్ దాఖలు చేశారు. నాయకులు మల్లికార్జున్, వీరస్వామి, ఆంతోటి నాగేశ్వరరావు, కె.రాములు, నాగేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఉద్యోగి మృతి

పాల్వంచ, జూన్ 20: కేటీపీఎస్ 5వ దశ కర్మాగార కార్యాలయంలో పనిచేస్తున్న బానోత్ భీంజీ (45) గురువారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు... కేటీపీఎస్ ఇంటర్మీడియట్ కాలనీలోని బీఎఫ్ 176 క్వార్టర్‌లో భీంజీ నివాసం ఉంటున్నాడు. ఆయనకు భార్య లలిత, కుమారుడు ఉన్నారు. గురువారం తెల్లవారుజామున ఇంట్లోనే అందరూ నిద్రిస్తున్న సమయంలో ఉరేసుకున్న స్థితిలో ప్రాణాలొదిలాడు. కుటుంబీకులు ఉదయం అతడి సోదరుడు బానోత్ రామోజీకి సమాచారమిచ్చారు. ఆయన వెంటనే అక్కడికి చేరుకుని, తన సోదరుడిని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తన సోదరుడి మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమానాస్పద మృతిగా పట్టణ ఎస్సై బానాల రాము కేసు నమోదు చేశారు.

యాంత్రిక శక్తిని పూర్తిగా వినియోగించాలి

ఇల్లెందు రూరల్, జూన్ 20: సింగరేణి ఉద్యోగులు యాంత్రిక శక్తిని పూర్తిస్థాయిలో వినియోగించాలని జేకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్(పీవో) బొల్లం వెంకటేశ్వర్లు కోరారు. జేకే ఓసీలో గురువారం ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ.. సకాలంలో విధులకు రావాలన్నారు. సమయ పాలన పాటించాలన్నారు. యంత్రాల పని గంటలు పెంచుతూ బొగ్గు ఉత్పత్తికి తోడ్పడాలన్నారు. రోజువారీ లక్ష్యాలను అధిగమించాలన్నారు. ఉత్పత్తికి ఎలాంటి ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు. మేనేజర్ పూర్ణచందర్, అధికారులు శివప్రసాద్, సుధాకర్, పిట్ కార్యదర్శి సంజీవచారి, ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

వేతనాల చెల్లింపునకు వినతి

టేకులపల్లి, జూన్ 20: ఐదు నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు గురువారం ఇప్టూ ఆధ్వర్యంలో ఎంపీడీవో రవీందర్‌రావుకు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు డి.ప్రసాద్, మూడ్ బిచ్చులు, నాగేశ్వరరావు, అన్నాజీ, ఎర్రయ్య, బాలాజీ పాల్గొన్నారు.

డైలీ మార్కెట్ టెండర్ పూర్తి

కొత్తగూడెం అర్బన్, జూన్ 20: పట్టణంలోని డైలీ మార్కెట్ టెండర్ ప్రక్రియను కమిషనర్ శేషాంజన్‌స్వామి ఆధ్వర్యంలో అధికారులు గురువారం నిర్వహించారు. రూ.16.35 లక్షలకు పట్టణానికి చెందిన మోడెం మోహన్‌రావు దక్కించుకున్నారు. చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ మేనేజర్ సత్యనారాయణ, ఆర్ఐ ప్రసాద్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సన్మానం

టేకులపల్లి, జూన్ 20: కొత్త కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ గురువారం కలెక్టరేట్‌లో శాలువా కప్పి సన్మానించారు. ఎస్ఓటు జీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా ఎస్టేట్ అధికారి మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఒలింపిక్ డే రన్ ప్రారంభం

దమ్మపేట, జూన్ 20: అంతర్జాతీయ ఒలింపిక్ డే రన్‌ను దమ్మపేట గిరిజన బాలుర గురుకుల పాఠశాల మైదానంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం ప్రారంభించారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాధ్యులు మహిధర్, ఆరేం ప్రశాంత్, ప్రిన్సిపాల్ జానునాయక్, ఐటీడీఏ స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఒలింపిక్ డే రన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జారే

సింగరేణి ఉద్యోగుల పరుగు

కొత్తగూడెం సింగరేణి, జూన్ 20: విధులకు సమయ పాలన పాటించాలని, మస్టర్ పడిన తర్వాత బయటకు వెళ్లకూడదని సింగరేణి డైరెక్టర్ (పా) ఎన్‌వీకే శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 20 నుంచి హెడ్డాఫీస్ ఉద్యోగులంతా సమయ పాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. దీంతో ఉద్యోగుల్లో అనేకమంది గురువారం ఉదయం 9.00 కల్లా ఉరుకులు పరుగులతో వచ్చారు. భోజన విరామ సమయాన్ని కూడా కచ్చితంగా పాటించారు. హెల్మెట్ లేని వారిని విధులకు అనుమతించలేదు. దీంతో వారు తమ వాహనాలను బయటనే నిలిపివేసి విధులకు వెళ్లారు.

అడవి పంది మాంసం పట్టివేత

అశ్వారావుపేట, జూన్ 20: ఒక ఇంట్లో దాచిన అడవి పంది మాంసాన్ని అటవీ అధికారులు గురువారం పట్టుకున్నారు. మండలంలోని గాండ్లగూడెం గ్రామానికి చెందిన బన్ను ఇంట్లో అడవి పంది మాంసం ఉన్నదన్న విశ్వసనీయ సమాచారంతో ఫారెస్ట్ రేంజర్ మురళి సోదాలు నిర్వహించారు. అడవి పందిదిగా భావిస్తున్న మాంసాన్ని స్వాధీనపర్చుకుని, అశ్వారావుపేట కార్యాలయానికి తరలించారు. నిర్ధారణ పరీక్షల కోసం హైదరాబాద్ ల్యాబ్‌కు పంపుతున్నామని, నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఫారెస్టర్ అరుణ్ కుమార్, బీట్ ఆఫీసర్లు రాజశేఖర్, రమేష్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **BHADRACHALAM** Branch Rep. by its Branch Manager it is stated that **SHAIK LAL BEE** D/o. Janimiya, Aged : 35Years, **OCC:** House wife, **R/o.** H.No.9-115, Prasanthi Colony, Palvoncha mandal, Bhadradri Kothagudem District is creating mortgage against hir property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

Cement sheet roofed house with a plinth area of 200 sq.feet along wiht its House site of an extent of 144-66 Sq yards of 120-95 Sq.meters bearing H.No.6-113/50/1/A, Situated at Sundaraiah Nagar, Sujatha Nagar Grampanchayath and Revenue Village and Mandal, Bhadradri Kothagudem District and SRO limits of Kothagudem is bounded by : **EAST :** Gramapanchayath Road, **WEST :** House of Dr. Potu Raga Rao, **NORTH :** Place of Shaik Yacub Pasha, **SOUTH :** Place of Others.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :20.06.2024

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **BHADRACHALAM** Branch Rep. by its Branch Manager it is stated that **Smt. DERANGULA SANDHYA** W/o. Nagaraju, Aged : 36Years, **OCC:** House wife, **R/o.** Bhurgampad Revenue Village, and Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against her property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

House site of an extent of 209-42 Sq Yards (30.4 feet x 62 feet) relating to H.No.5-17,situated at Bhurgampad Revenue Village and mandal, Bhadradri Kothagudem District, SRO limits Bhurgampad, is bounded by : **EAST :** Vancant land of Masjid, **WEST :** House of Sadalu **NORTH :** House of Kesupaka Sriramulu, **SOUTH :** 4 1/2 feet width way and Derangula Rama Krishna.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :17.06.2024

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **BHADRACHALAM** Branch Rep. by its Branch Manager it is stated that **THODETI SHYAM KUMAR,** W/o. Srinivasa Rao, Aged : 29Years, **R/o.** H.No.1-11/1, Tekulacheruvu Village, Bhurgampad Revenue Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against hir property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not b